జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 3 | జూన్ | 2026 ◆ పేజీలు : 10



## కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 2, (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టరేట్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ అంకిత్ పూలమాలలో వేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలోని వివిధ శాఖల అధికారులు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# తెలంగాణ విజయగాథకు నిదర్శనం భద్రాద్రి జిల్లా




## ప్రజా సంక్షేమం – సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర అవతరణ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పన్నెండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సాధించిన పురోగతి రాష్ట్ర విజయగాథకు నిదర్శనంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మంత్రి, తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, ఆ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యాలతో పాలన కొనసాగిస్తోందన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం,

మిగతా 2 లో...

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలి



- గ్రామ/వార్డు సభలను విజయవంతం గా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 02, (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పర్యావరణ వారోత్సవాలపై సమీక్ష – గ్రామ/వార్డు సభల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాదు నుండి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అదే విధంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామ/వార్డు సభలను నిర్దేశిత తేదీలైన ఈ నెల 4, 6, 8, 10 తేదీల్లో నిర్వహించాలని, దానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సభల ద్వారా ఓటర్ జాబితా సవరణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ

మిగతా 2 లో...

## గిరిజనులకు విద్య, వైద్యం, సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- ఉద్దీపకం ద్వారా ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తున్నాం
- కోయ ఇలవేల్పుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాం
- భద్రగిరి మార్ట్, స్వయం సహాయక సంఘాలు లాభాల బాటలో పయనిస్తున్నాయి
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ వెల్లడి



**భద్రాచలం టౌన్ , జూన్ 2, ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమర వీరుల త్యాగాల ఫలితంగా మనం ఈ రోజున 13వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని, పుష్కర కాలంలో

మిగతా 8 లో...

## సహకరించండి... సస్యశ్యామలమవుతుంది

- రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన అధికారులు కాలువ పనులు పూర్తి చేయాలి ... రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖ మంత్రి తుమ్మల
- వెంకమ్మ చెరువు వరదకాలువను ఎమ్మెల్యే జారే తో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల
- సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి పరిష్కారించుకుందాం ... ఎమ్ఎల్ఏ జారే




**అశ్వారావుపేట, జూన్ 02, ప్రజా జ్యోతి :** ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చేందుకు ప్రజలందరూ సహకరించాలని, మీ అందరి ఆమోదంతో వెంకమ్మ చెరువు వరదకాలువ పనులను చేపడతామని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం అశ్వారావుపేట మండలంలోని రామన్నగూడెం గ్రామపరిధిలో వెంకమ్మ చెరువు

మిగతా 2 లో...

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవాలని సూచించారు. పంటల మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు . వర్షాకాల సన్నద్ధతలో భాగంగా కాలువల శుభ్రత, నీటి నిల్వల నిర్వహణ, వరద నియంత్రణ చర్యలు ముందస్తుగా చేపట్టాలని ఆదేశించారు. పరిశుభ్రత కార్యక్రమాలు, ప్లాస్టిక్ నియంత్రణ, గ్రామీణ పారిశుధ్య బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి హరిత కవచాన్ని బలోపేతం చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. నిర్ణయించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు. గ్రామ/వార్డు సభలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ సభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు .పంటల మార్పిడి, వర్షాకాల సన్నద్ధత చర్యలు, పరిశుభ్రత కార్యక్రమాలు, చెట్ల పెంపకం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ జిల్లాలో అన్ని కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా అమలు చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు, సిపిఓ సంజీవరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వేడుకలు



**ఆళ్ళపల్లి. జూన్2. ప్రజాజ్యోతి** మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వముప్వన్నెల రెపరెపలు మండల పరిషత్ కార్యాలయం (MPDO), తహశీల్దార్ కార్యాలయాల్లో స్థానిక పోలీస్ స్టేషన్ లో అధికారులు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ స్థానిక పాఠశాలల్లో విద్యార్థులు తెలంగాణ ఆవిర్భావ,కార్యక్రమలు అలరించారు. "జయ జయహే తెలంగాణ" గీతాలాపనతో ప్రాంగణాలు మారుమోగాయి. మండల కేంద్రంలోని నాయకుల సందేశం "దశాబ్దాల పోరాటం, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలమే నేటి స్వరాష్ట్రం. మండల పరిధిలోని అన్ని గ్రామాలను ప్రగతి పథంలో నడిపించడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళ అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పలు గ్రామపంచాయతీ లలో నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వ్యాప్తంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు. సర్పంచ్ లు. ఉపసర్పంచ్ లు వార్డుమెంబర్లు. స్థానిక స్టేషన్ లో ఎస్.ఐ సిబ్బంది కలిసికట్టుగా పాల్గొనడంతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిశాయి.

# తెలంగాణ విజయగాథకు నిదర్శనం భద్రాద్రి జిల్లా





(మొదటి పేజీ తరువాయి...)

విద్య, వైద్యం, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విశేష ఫలితాలు సాధించిందని తెలిపారు.

### ››› రైతు సంక్షేమానికి పెద్దపీట

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా పథకాల ద్వారా జిల్లాలో లక్షలాది మంది రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరిందన్నారు. రైతుల పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ఎకరాకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆయిల్ పామ్, కోకో సాగుకు ప్రోత్సాహం ఇస్తున్నామని చెప్పారు.

### ››› సాగునీటి రంగంలో భారీ పురోగతి

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రధాన కాలువలు, లింక్ కెనాల్లు, చెక్‌డ్యాంల నిర్మాణం ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి లభిస్తోందన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు కూడా పురోగతిలో ఉన్నాయని వివరించారు.

### ››› విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత విద్యను ప్రవేశపెడుతున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం



అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ డయాగ్నస్టిక్ సేవలు, ఆరోగ్య శిబిరాల ద్వారా లక్షలాది మందికి వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు.

### ››› మహిళా సాధికారతలో ఆదర్శం

మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు భారీ స్థాయిలో రుణాల మంజూరు ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు విస్తరించాయని తెలిపారు.

### ››› పేదల సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తొలి విడతలో వేలాది ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, రెండో విడత మంజూర్ల ప్రక్రియను కూడా ప్రారంభించిందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

### ››› స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం

కార్యక్రమంలో భాగంగా 478 స్వయం సహాయక సంఘాలకు రూ.51.06 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.59.53 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు.వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. అంతకుముందు జిల్లా కలెక్టర్ అంకిత్ ఐడీఓసీ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణగౌడ్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, డీఆర్ఓ పద్మావతి, ఆర్డీవో మధు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సహకరించండి....సస్యశ్యామలమవుతుంది



(మొదటి పేజీ తరువాయి...)

వరదకాలువను ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాలువ నిర్మాణం పూర్తయితే పరిసర ప్రాంతాల చెరువులు నిండి వ్యవసాయానికి అవసరమైన నీటి వనరులు మెరుగుపడతాయని వెంకమ్మ చెరువు ఈ ప్రాంత వ్యవసాయానికి ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. చెరువులు నిండడం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీరు పుష్కలంగా అందుతుందని వివరించారు. కాలువ పనుల విషయంలో ఎలాంటి అపోహలకు తావులేదని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలు, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ముందుకు సాగుతామని, చెరువుల పురునద్ధరణ కాలువల ఆధునీకరించడం ద్వారా గ్రామస్థాయిలో వ్యవసాయన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. పంట పొలాలకు ఎటువంటి నష్టం జరగకుండా వరద కాలువను సమర్థవంతంగా ఉండేలా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ త్వరతిగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువ నిర్మాణంలో భూమి కోల్పోయిన ప్రతి రైతుకు సకాలంలో ప్రభుత్వ నుంచి డబ్బులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### ››› సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించుకుందాం....ఎమ్మెల్యే జారే

కాలువ నిర్మాణానికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని ఎమ్మెల్యే జారే అన్నారు. రైతుల ప్రయోజనాలు, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాలతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాలువ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత వ్యవసాయాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- - విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది
- - పినపాక ఎమ్మెల్యే : పాయం వెంకటేశ్వర్లు





**మణుగూరు, జూన్ 02 (ప్రజాజ్యోతి):** అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం, వారి ఆశయాల సాధనే మనందరి బాధ్యత అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసి అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాయం మాట్లాడుతూ... ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువలేమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల ఆశయాల సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై తెలంగాణ... జై జై తెలంగాణ... అంటూ నినాదాలు చేస్తూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, మిఠాయిలు తినిపించుకుంటూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణిగా డి. వసంతి బాధ్యతల స్వీకరణ




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్02,(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణిగా డి. వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగానూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతిని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ , కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు, బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ అంకిత్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కు పూల మొక్కను అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూజిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ ఆవిర్భావం

- సాయుధ, స్వరాష్ట్ర పోరాటాల్లో కమ్యూనిస్టుల పాత్ర అనన్యం : ఎస్కే సాబీర్ పాషా
- సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**కొత్తగూడెం, జూన్ 2 ( ప్రజాజ్యోతి )** తెలంగాణ సాయుధ పోరాటం, స్వరాష్ట్ర సాధన ఉద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర చారిత్రాత్మకమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్ లో సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రను నేటి తరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగాల పునాదులపైనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, మలిదశ స్వరాష్ట్ర ఉద్యమంలోనూ కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలిచామని గుర్తు చేశారు. అమరుల ఆశయాల సాధన కోసం ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని ప్రజా సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో, సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు నివాళులర్పించారు.




### ››› ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం, తొలి దశ, మలిదశ స్వరాష్ట్ర ఉద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, కార్పొరేటర్లు ఎండి యూసుఫ్, షాహీన్, ధనలక్ష్మి, శాంతిప్రియ, ఎం. హరిత, నామా కీర్తి, పడాల ఆకాంక్ష, అన్నపూర్ణ, శ్యామలతో పాటు బోయిన విజయ్‌కుమార్, బండి నర్సింహా, దాసరి శ్రీనివాస్, కూరపాటి సుధాకర్, దుర్గ, సత్యనారాయణాచారి, గడ్డం ప్రభాకర్, కైసర్, రాకేష్, ఖయూమ్, జహీర్, సతీష్, భవానీ ప్రసాద్, భూక్యా శ్రీను, సత్యనారాయణ , కందుల భాస్కర్, ఎస్కే ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, నేరెళ్ల రమేష్, కె. రత్నకుమారి, మునిగడప పద్మ, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు పాల్గొన్నారు.

## ఘనంగా 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ.
- సర్పంచ్ భూ రెడ్డి స్వాతి రెడ్డి



**అశ్వాపురం, జూన్ 2, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలో , రామచంద్రపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (MPUPS), గ్రామపంచాయతీ కార్యాలయంలో 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి భూరెడ్డి స్వాతి వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించగా, అనంతరం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. ఆరిఫ్ జెండాను ఎగురవేశారు.: జెండా వందనం అనంతరం సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, మన రాష్ట్ర విశిష్ట సంస్కృతిని వివరిస్తూ విద్యార్థులకు మరియు గ్రామస్తులకు విలువైన, స్ఫూర్తిదాయకమైన సందేశాలను అందించారు.: ఈ వేడుకలలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది, రామచంద్రపురం యువకులు, గ్రామస్తులు, అలాగే మా ప్రియమైన విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

- - ఇసుక లారీని ఢీకొన్న కారు
- - రవి గ్రాఫిక్స్ అధినేత దంపతులు మృతి

**మణుగూరు క్రైమ్, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** మణుగూరు ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రవి గ్రాఫిక్స్ అధినేత రవి సిద్దిపేట సమీపంలో ఇసుక లారీని వెనుక నుండి ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో రవి మరియు అతని భార్య సునీత అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో వారి కుమారుడు, కోడలు తీవ్రంగా గాయపడ్డారు. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రవి తన అన్న లక్ష్మి గణేష్ గ్రాఫిక్స్ అధినేత ప్రభాకర్ ఇంటికి వచ్చి మంగళవారం ఉదయం తన భార్య సునీత, కుమారుడు, కోడలితో కలిసి కారులో మణుగూరు నుండి సిద్దిపేటకు బయలుదేరారు. మార్గమధ్యంలో సిద్దిపేట సమీపంలో ఇసుక లారీని ఢీకొనడంతో వారి కారు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో రవి, సునీత దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా కుమారుడు, కోడలుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టి గాయపడిన క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రవి దంపతులు సుదీర్ఘ కాలం పాటు మణుగూరు, భద్రాచలం ప్రాంతాల్లో 'రవి గ్రాఫిక్స్' పేరిట ప్రజలకు ఎన్నో సేవలందించారు. గ్రాఫిక్స్ రంగంలో వారికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. అయితే కొంతకాలం క్రితం సిద్దిపేటలో స్థిరపడి అక్కడ కూడా తమ వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందారు. అకాల మరణం చెందిన రవి దంపతుల మృతి వార్త తెలుసుకున్న మణుగూరు పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రవి, సునీత దంపతుల మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనతో మణుగూరు ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గాయపడిన కుమారుడు, కోడలు చికిత్స









పొందుతున్నట్లు సమాచారం. మృతుల కుటుంబానికి పలువురు ప్రముఖులు, స్థానికులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

- తహసీల్దార్‌కు హిందూ సంఘాలు వినతిపత్రం అందజేత



**చర్ల, జూన్ 02: (ప్రజాజ్యోతి ):**దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో చర్ల మండల పరిధిలో గోవులపై జరుగుతున్న హింసాకాండలను నిరసిస్తూ సోమవారం తెలంగాణ రాష్ట్ర గో సంరక్షణ ప్రవాహరి హేమంత్ దాస్ ఆధ్వర్యంలో చర్ల తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమాత హిందువుల ఆరాధ్య దైవమని, గోవును రక్షించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని గోవుల అక్రమ రవాణా, వధ హింసాత్మక చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గోవును జాతీయ జంతువుగా ప్రకటించి, దేశవ్యాప్తంగా గో సంరక్షణకు ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, వనవాసి ధర్మజాగరణ సమితి, భారతీయ జనతా పార్టీ నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ వైద్యుడు విజయ సారధి కన్నుమూత



**చర్ల, జూన్ 02: (ప్రజాజ్యోతి ):** చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలో విషాదం నెలకొంది. గత 40 సంవత్సరాలుగా గ్రామీణ ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు వాడపల్లి విజయ సారధి మంగళవారం కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే సత్యనారాయణపురంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విజయ సారధి నాలుగు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా నిరుపేదలు, గిరిజనులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవాభావంతో వైద్యం అందించేవారు. డబ్బు కంటే సేవకే ప్రాధాన్యతనిచ్చిన ఆయన ప్రజల మన్ననలు పొందారు. ఈ ప్రాంతంలో వైద్య సదుపాయాలు పరిమితంగా ఉన్న సమయంలో అర్ధరాత్రి అయినా అత్యవసర పరిస్థితుల్లో స్పందిస్తూ అనేక మందికి వైద్య సేవలు అందించారు. సకాలంలో చికిత్స అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఆయన స్థానిక ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. కేవలం వైద్యుడిగానే కాకుండా ప్రతి కుటుంబంతో ఆత్మీయ అనుబంధం కలిగి ఉండేవారు. విజయ సారధి మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు ప్రజలు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఒకే సారి 109 మంది విద్యుత్ ఉద్యోగుల రక్తదానం



**భద్రాచలం టౌన్ , జూన్ 2 , ప్రజాజ్యోతి,**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యుత్ సంస్థ భద్రాచలం డివిషనల్ కార్యాలయంలో డీఈ జీవన్ కుమార్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మంగళవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు నిర్వహించిన ఇలాంటి బృహత్తర కార్యక్రమంలో విద్యుత్తు సంస్థలోని ఒకేసారి 109 మంది విద్యుత్ అధికారులు, సిబ్బంది, ఆన్ మ్యాన్ వర్కర్స్, స్పాట్ బిల్లర్స్, ప్రవేట్ వర్కర్స్ పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మందికి రక్తదానం చేసి మీరంతా ప్రాణదాతలుగా మారారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏవో శ్రీధర్, ఏడీఈలు నరసింహారావు, ప్రభాకర్, ఉమామహేశ్వరరావు, వేను, ఏఈలు కె.రాజారావు, ఉపేందర్, రోహిణి, జ్యోతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అమరుల ఆశయాల సాధనకే బీజేపీ కట్టుబడి ఉంది

- : జీవీకే మనోహర్
- తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు



**కొత్తగూడెం, జూన్ 2 ( ప్రజాజ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, సీనియర్ న్యాయవాది, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు జీవీకే మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వందలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాల సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనా ఆ లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన పార్టీలకు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల బీజేపీపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళల సాధికారతకు బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. అనంతరం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- తెలంగాణ సాధన ప్రజల పోరాట ఫలితం- విజయ్ నాయుడు



**చర్ల, జూన్ 02: (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ వారి త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజలు చేసిన త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రం మరింత పురోగతి సాధించేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మండలంలోని సర్పంచ్ లు , ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఇల్లందు, జూన్ 2, ప్రజాజ్యోతి:**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జెకె కాలనీ క్యాంపు కార్యాలయంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భోళ్ల సూర్యం, మండల రాము, ఐఎన్టియుసి కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు జే వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ భానోత్ రాంబాబు, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హబీబ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దన్ సింగ్, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి యు వెంకన్న బాబు, ఇల్లందు పోలీస్ స్టేషన్ లో సీఐ తాటిపాముల సురేష్ లు జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా జెకె కాలనీలోని బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, విజయలక్ష్మి నగర్ పంచాయతీలో సర్పంచ్ చందవత్ రమేష్‌బాబు, సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎంతోమంది ఆత్మ బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వ్యక్తలు పేర్కొన్నారు.

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ....**ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు గుర్రం రాజేష్ జెండాను ఆవిష్కరించారు. సుమారుగా 1200 మంది ఆత్మ బలిదానాల వల్ల అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులతో పాటు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాటేటి మధుబాబు, తాడూరి శేఖర్, కోశాధికారి గౌరిశెట్టి విజ్ఞాన్, ఉపాధ్యక్షులు ఆవుల భాస్కర్, కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శిలు రఫీ, శివ, క్లబ్బు గౌరవ సలహాదారు చాగర్ల సంతోష్, క్లబ్ సభ్యులు బత్తుల రాధాకృష్ణ, ధారావత్ వీరన్న, అబ్బూరి డానియల్, సరికొండ ప్రసాద్, సాధనపల్లి నందు, ఏఎస్ రావు, పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహంకు అవమానం

- ఎనిమిదో రోజు నిరసన చేసిన పట్టించుకునే నాధుడు లేక యే
- రాజ్యాంగ నిర్మాత విగ్రహం తొల గించడం ఏంటి?
- అంబేద్కర్ విగ్రహానికి భద్రత లేక పోతే ప్రజలకి భద్రత ఎక్కడ
- మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ డిమాండ్...



**అశ్వాపురం జూన్ 2, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురంలో మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు అశ్వాపురంలో అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానానికి అధికారులు ఎవరు స్పందించకపోవడం చాలా బాధ కరమైన విషయం రాజ్యాంగ నిర్మాత విగ్రహాలకు తెలంగాణ రాష్ట్రంలో రక్షణ కరువైందని, ఈ సందర్భంగా తెలియజేశారు.. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారా ఎంతోమంది పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని అటువంటి తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులు నిష్కారణంగా తొలగించి పక్కన పడేసారని, ఇట్టి విషయాన్ని మాల జన సమితి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, విగ్రహం తొలగించి ఇన్ని రోజులు అయినా కూడా గత ఎనిమిది దినములుగా నిరసన తెలియజేస్తున్న కూడా సంబంధిత అధికార పార్టీ నాయకులు గానీ, ప్రతిపక్ష నాయకులు గానీ ఏ ఒక్కళ్ళు కూడా పట్టించుకోకపోవడం దారుణమైన విషయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అంతేకాకుండా రాజ్యాంగం ద్వారానే భారత ప్రభుత్వం, భారత న్యాయవ్యవస్థ నడుస్తూ ఉంటే సుప్రీంకోర్టు గైడ్లెన్స్ అని చెప్పి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం తొలగించడం చాలా అన్యాయమని, ఇట్టి విషయంపై స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే, మరియు జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వారి వైఖరి తెలియజేయాలని అంబేద్కర్ విగ్రహాన్ని మరలా అక్కడ పున ప్రతిష్టించాలని అప్పటివరకు మా ఉద్యమాలు ఆగమని, లేనిపక్షంలో స్థానికంగా ఉన్న నాయకులకు ఓట్ల రూపంలో మా పనితీరు ఏమిటో చూపిస్తామని తెలియజేశారు, అంబేద్కర్ విగ్రహాన్ని మరలా అక్కడే ప్రతిష్టించాలని లేనిపక్షంలో న్యాయ పోరాటానికి దిగుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## అంబరాన్నంటిన తెలంగాణ ఆవిర్భావ సంబరాలు



**బూర్గంపహాడ్, జూన్ 2 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు అంబరాన్నంటాయి. మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్లతో పాటు తహశీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, వ్యవసాయశాఖ, పంచాయతీరాజ్, ఆర్అండ్ బి, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు జెండా ఆవిష్కరణలు చేసి వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాటి ఉద్యమకారులు, చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. తొలుత బూర్గంపహాడ్ అంబేద్కర్ సెంటర్ లో ఉద్యమకారులు ఆవిర్భావ వేడుకలు నిర్వహించి కేక్ కట్చేశారు. సారపాకలో తెలంగాణ తొలిమలిదశ ఉద్యమకారులు పొడియం నరేందర్, మర్రి సాంబా రెడ్డి, పారుపల్లి శ్రీనివాస్, తోడేటి సత్యనారాయణ, ప్రసాద్, కాసర్ల దామోదర రెడ్డి, కృష్ణకుమార్, శ్రీపాద రవికుమార్, మోహనరావు, దాసరి సాంబ, నల్లమోతు సురేష్లను సర్పంచ్ కిషోర్ నాయక్ సన్మానించారు. బ్రిలియంట్, ప్రగతి విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు అంబరాన్నంటాయి. బీఆర్ఎస్ మండల నాయకులు కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే వేడుకల్లో పాల్గొన్నారు. మండలంలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈవో యదుసింహరాజు, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, పంచాయతీ సర్పంచ్లు, ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- మండలమంతా పండుగ వాతావరణం
- పంచాయతీలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ





**అన్నపురెడ్డిపల్లి, జూన్ 2, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పది గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ భవనాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలమంతా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనను స్మరించుకుంటూ పలుచోట్ల సమావేశాలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన పోరాటం గురించి వివరించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ చరిత్ర, రాష్ట్ర అభివృద్ధిపై అవగాహన కల్పించారు. కొన్నిచోట్ల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు తెలంగాణ ఆవిర్భావ ప్రాధాన్యతను వివరించారు. మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పార్టీ భేదాలకు అతీతంగా ప్రజలు పలుచోట్ల కలిసి కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని పలువురు ఆకాంక్షించారు. మండల వ్యాప్తంగా జరిగిన ఈ వేడుకలు ప్రజల్లో రాష్ట్రాభిమానాన్ని, దేశభక్తి భావాలను మరింత పెంపొందించాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, పది గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మండల టాపర్లకు సత్కారం

- * పదో తరగతిలో ఫస్ట్, సెకండ్ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు
- * అభినందించిన మండల విద్యాశాఖాధికారి ఆనంద్ కుమార్



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 2, ప్రజా జ్యోతి:** అశ్వారావు పేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండల విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఆనంద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం 2025–26 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మండలంలో ప్రథమ స్థానం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వేణునాథ్ 541 మార్కులు సాధించగా, ద్వితీయ స్థానం పొందిన జిల్లా పరిషత్ ఎర్రగుంట పాఠశాలకు చెందిన శృతి కీర్తన 538 మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన ఈ విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి ఆనంద్ కుమార్ వరుసగా రూ.1000, రూ.500 నగదు బహుమతులను అందజేసి అభినందించారు.
ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎందరో త్యాగాల ఫలితమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన కాళోజి నారాయణరావు, దాశరథి, కొండా లక్ష్మణ్ బాపూజీ, మర్రి చెన్నారెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్, కె. చంద్రశేఖర్ రావు, గద్దర్ తదితరుల సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అంగోతు వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డిపల్లి, అన్నదేవం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఈరు, విద్యార్థుల తల్లిదండ్రులు, మండల విద్యావనరుల కేంద్ర సిబ్బంది శిరీష, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**చర్ల, జూన్ 02: (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2001లో ప్రారంభించిన ఉద్యమం 13 సంవత్సరాల పాటు కొనసాగి, 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, 24 గంటల ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, దళిత బంధు, బీసీ బంధు వంటి పథకాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించడం, కొత్త జిల్లాల ఏర్పాటు, మెడికల్ కళాశాలలు, గురుకుల పాఠశాలల స్థాపన వంటి చర్యలు తెలంగాణ అభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో–కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లెబ్బాయి, గోరింట్ల వెంకటేశ్వరరావు, తోటపల్లి మాధవరావు, దినసరపు భాస్కర్ రెడ్డి, బత్తుల వీరన్న, కుంజా కమల, బేతంచెర్ల నర్సవేణి, పాసిగంటి సంధ్య, దుబ్బ సమ్మయ్య, ఏడ్ల రాందాస్, ఆంబోజి సతీష్, సంతపురి సతీష్, పాసిగంటి సంతోష్, గాదంశెట్టి కిషోర్, ఎర్రవుల ప్రేమ్, సృజన్, కుక్కడప్పు సాయి, గంపల రమేష్, గుమ్మల నరేంద్ర, బట్ట కొమరయ్య, సాంబశివరావు, చెన్నుమల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు






**భద్రాచలం టౌన్, జూన్ 2, ప్రజాజ్యోతి** భద్రాచలం పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణలు ఆవిష్కరించి అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ రాష్ట్ర ఆవిర్భావం నెరవేర్చిన కేసీఆర్ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం దక్కించుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో అనే రీతిన ఆనాడు ఆయన చేసిన ఉద్యమ తీవ్రతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు కొట్లాడిన తీరు గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పటానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, బంగారు తెలంగాణ సాధనకు అందరు నడుం బిగించాలని కోరారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించకుండా ఈ రాష్ట్ర ప్రగతిని విస్మరించి, కాంగ్రెస్ నేతల బాగు కోసం పనిచేస్తుందని విమర్శించారు. ఢిల్లీ పెద్దల ప్రసన్నం కోసం ఇక్కడి సంపద అంతా దోచి రేవంత్ రెడ్డి కట్టల కట్టల రూపాయలు ఢిల్లీకి పంపటమే లక్ష్యంగా పనిచేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తిప్పన సిద్దులు, మండల పార్టీ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఆకోజు సునీల్ కుమార్, కొల్లం జయకు ప్రేమ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, ఏడవ వార్డు సభ్యులు కావూరు గోపి, ఉడత రమేష్,గోసుల శ్రీనివాస్, కావూరి సీతా మహాలక్ష్మి, పూజల లక్ష్మి, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి బీరబోయిన వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు,

### భారస లో పలువురు చేరిక

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జి రావులపల్లి రాంప్రసాద్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు బిఆర్ఎస్లో చేరారు. ఎండి ముంతాజ్ రఫీ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, గోసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 8 కుటుంబాలు, రేపాక రోహిత్ ఆధ్వర్యంలో పదిమంది యువకులు పార్టీలో చేరారు. వీరందరికీ రావులపల్లి రాంప్రసాద్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు

## రామాలయంలో ప్రత్యేక సుదర్శన హోమం, స్వర్ణ పుష్పార్చన






**భద్రాచలం టౌన్, జూన్ 2, ప్రజాజ్యోతి,** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం భద్రాద్రి రామయ్యకు స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారు పుష్పాలను సమర్పిస్తూ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే యాగ శాలలో సుదర్శన హోమం నిర్వహించారు. అదేవిధంగా నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్య కల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.అదేవిధంగా దేవస్థానం ఈవో కార్యాలయంలో ఈవో కె.దామోదర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను కొనియాడారు.

## గాలివానకు కుప్పకూలిన రెండు ఇళ్లు







**చర్ల, జూన్ 02:(ప్రజాజ్యోతి):** చర్ల మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన గాలివాన బీభత్సం సృష్టించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురుగాలులు, వర్షంతో సీఆర్ కాలనీలోని రెండు నివాస గృహాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు.సీఆర్ కాలనీకి చెందిన కిసరి నగేష్, చిప్పనపల్లి రాములకు చెందిన ఇళ్ల పైకప్పులు బలమైన గాలుల ధాటికి పూర్తిగా ఎగిరిపోయాయి. గోడలు ప కూలిపోవడంతో ఇళ్లు నివాసయోగ్యం కాకుండా మారాయి. ఇంట్లో నిల్వ ఉంచిన ధాన్యం, నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు, ఫర్నిచర్‌తో పాటు ఇతర సామగ్రి కూడా దెబ్బతిన్నట్లు బాధితులు వాపోయారు.గాలివాన సంభవించిన సమయంలో కుటుంబ సభ్యులు ఇళ్లలోనే ఉండగా ఒక్కసారిగా పైకప్పులు ఎగిరిపోవడంతో భయాందోళనలకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా భారీ ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. వర్షం కారణంగా ఇంట్లోని సామగ్రి పూర్తిగా తడిసిపోవడంతో మరింత నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నివాసం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.అధికారులు వెంటనే సంఘటన స్థలాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేయాలని, బాధిత కుటుంబాలకు అత్యవసర ఆర్థిక సహాయం, గృహ మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.

## తెలంగాణ అమరుల త్యాగాలకు ఘన నివాళి

- **రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్**




**కొత్తగూడెం క్రైమ్ , జూన్ 2 ( ప్రజాజ్యోతి )**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరుల త్యాగాలకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాలు, బలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పోలీస్ శాఖ మరింత బాధ్యతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. పారదర్శక సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ఆ అభివృద్ధిలో పోలీస్ శాఖ కూడా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## బండారు చందర్రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యులకు ఘన సన్మానం



**భద్రాచలం టౌన్, జూన్ 2 ప్రజాజ్యోతి** పేదవాడికి ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత డాక్టర్ కోటిరెడ్డికి, హోమియో వైద్యానికి గుర్తింపు తీసుకువచ్చిన ఘనత డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు కి దక్కుతుందని బండారు చందర్రావు చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మాచారిలు పేర్కొన్నారు. మంగళవారం ట్రస్టు ఆధ్వర్యంలో ఇటీవల పదవి విరమణ పొందిన డాక్టర్ ఎం వి కోటిరెడ్డి డాక్టర్ హోమియో వెంకటేశ్వరరావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంబి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మాచారిలు మాట్లాడుతూ డాక్టర్ కోటిరెడ్డి హయాంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అనేక రకాల ప్రోత్సాహాలు లభించాయని అన్నారు. అలాగే భద్రాచలం అంటే ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ హోమియో వైద్యా అభివృద్ధికి డాక్టర్ వెంకటేశ్వరరావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. రోగులతో అధిక సమయాన్ని గడిపి వారి సమస్యలను కులం కుశంగా ఆలకించడమే కాకుండా వారికి మనోధైర్యాన్ని నింపడంలో వెంకటేశ్వరరావు తన ప్రత్యేకతను చాటారని అన్నారు. భద్రాచలం కేంద్రంగా హోమియో ఆయుర్వేదిక్ యోగ సేవలను పెంపొందించడంలో డాక్టర్ వెంకటేశ్వరరావు నిరంతరాయంగా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీజీ తిలక్, పారెల్లి సంతోష్‌కుమార్. నాదెండ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్ ,కనక శ్రీ , సంద్ర భూపేంద్ర పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు విరిగిన విద్యుత్ స్తంభాలు

**చర్ల, జూన్ 02: (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా మారిన వాతావరణంతో కురిసిన గాలివాన బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురుగాలులకి రాహుల్ విజ్ఞాన్ హాస్టల్ వద్ద చెట్లు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పై కూలిపోవడంతో ట్రాన్స్ ఫార్మర్ తో పాటు విద్యుత్ స్తంభాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.గాలివాన తీవ్రతకు పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపోగా విద్యుత్ లైన్లు కూడా తెగిపోయాయి. గాలివానకు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఒక్కసారిగా విద్యుత్ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని దెబ్బతిన్న ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ లైన్లను పరిశీలించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు మరమ్మతు పనులు చేపట్టినట్లు సమాచారం. విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రకృతి వైపరీత్యాల సమయంలో విద్యుత్ వ్యవస్థ మరింత బలోపేతం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.



# 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









**భద్రాచలం టౌన్ , జూన్ 2 , ప్రజాజ్యోతి,** 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ఉద్యమ చరిత్ర, రాష్ట్ర ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరించారు.ఆయన మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో ఎందరో ఉద్యమకారులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మలి దశ తెలంగాణ ఉద్యమంలో.. తన పాత్ర ను గుర్తు చేసుకుంటూ.. కొత్తగూడెం తాలూకా టి ఎన్ జీ ఓల అధ్యక్షులు గా, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గా మరియు తెలంగాణ పొలిటికల్
జే ఏ సి కొత్తగూడెం రెవిన్యూ డివిజన్ కన్వీనర్ గా.. ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నట్లు తెలియజేసారు.తెలంగాణ మలి దశ ఉద్యమం లో శ్రీకాంతా చారి, యాదయ్య, పోలీస్ కిష్టయ్య, యాదయ్య,వేణుగోపాల చారి , యాది రెడ్డి,కవితతో పాటు సుమారు 1200 మంది అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందని, రవాణా శాఖలో కూడా పలు సంస్కరణలు అమలవుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల విలువైన ప్రాణాలను కాపాడే లక్ష్యంతో "ARRIVE ALIVE" కార్యక్రమం ద్వారా విస్తృత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.అమరులందరికీ ఘన నివాళులు అర్పిస్తూ, వారు కన్న తెలంగాణ స్వప్నాలు సంపూర్ణంగా సాకారం కావాలని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ (AMVI) రాజశేఖర్ రెడ్డి, టీజీవో ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కామేశ్వరరావు, కానిస్టేబుల్ శివయ్య, నాగేశ్వరరావు, భీముడు, మొబైల్ కోర్టు సిబ్బంది, ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
జై తెలంగాణ!

## అమరుల ఆశయ సాధనకు కృషి చేద్దాం

- **తెలంగాణ ఫలాలు పేదల దరిచేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**
- **సీపీఐ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**పాల్వంచ, జూన్ 2, ప్రజాజ్యోతి:** తెలంగాణ అమరుల ఆశయాలు, లక్ష్యాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా అరుణ పతాకాన్ని ఎగురవేశారు. తర్వాత బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో సీపీఐ ముందంజలో నిలిచిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ ఫలాలను ప్రజలకు అందించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఫలాలు నిజమైన లబ్ధిదారులైన పేద ప్రజల దరిచేరేలా చర్యలు చేపట్టాలని కోరారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గత పాలకులు భారీ అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. ఏకపక్ష నిర్ణయాలు, నిరంకుశ పాలన కారణంగా రాష్ట్ర ప్రజలపై లక్షల కోట్ల రూపాయల అప్పు భారం మోపారని అన్నారు. ప్రజలు అవసరమైతే పాలకులను గద్దె దించే శక్తి కలవారని గుర్తుచేశారు.అమరవీరుల కలలను సాకారం చేయడం కోసం సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ ఫలాలు ప్రజలకు అందే వరకు ప్రభుత్వాలపై ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తీసుకురావడం సీపీఐ బాధ్యతగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీ. పద్మజ, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, శానగరపు శ్రీనివాసరావు, చెన్నయ్య, ముత్యాల కిరణ్, గౌతమి కృష్ణ, వల్లపు యాకయ్య, ఆలపాటి ప్రసాద్, రామాచారి, సత్యనారాయణ, లావుడ్య చందూలాల్, చిల్ల కృష్ణ, ఆదినారాయణ, అల్లి వెంకటేశ్వర్లు, రామారావు, సంజీవరావు, వెంకటేశ్వర్లు, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో పోటు కృష్ణమూర్తి విగ్రహం ఏర్పాటు చేయాలి

- **తెలంగాణ తొలి ఉద్యమకారుడికి తగిన గౌరవం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి.**
- **కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్.**



**పాల్వంచ, జూన్ 2, ప్రజాజ్యోతి:**తెలంగాణ తొలి ఉద్యమకారుడిగా గుర్తింపు పొందిన పోటు కృష్ణమూర్తి విగ్రహాన్ని పాల్వంచ పట్టణంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాల్వంచలో పోటు కృష్ణమూర్తి సతీమణి పోటు లక్ష్మి ని అహ్మద్ ఘనంగా సన్మానించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో పోటు కృష్ణమూర్తి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. కేటీపీఎస్ ప్రాంగణంలో ఆంధ్ర పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా “గో బ్యాక్ ఆంధ్రా” నినాదంతో ఉద్యమాన్ని ముందుండి నడిపించిన నాయకుడు పోటు కృష్ణమూర్తి అని పేర్కొన్నారు.1969 తెలంగాణ ఉద్యమ సమయంలో 14 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమానికి కొత్త ఊపిరి పోశారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పోటు కృష్ణమూర్తి పోషించిన విశిష్ట పాత్రను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పాల్వంచలో తగిన స్థలాన్ని కేటాయించి ఆయన విగ్రహ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అహ్మద్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయనకు ఉన్న ప్రాధాన్యతను అధికారికంగా గుర్తించి తగిన గౌరవం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ అక్బర్, జారే భిక్షం, ఆళ్ల రాఘవ, ఎస్.ఏ. నయుం, రామినాయుడు, ఆసిఫ్, పోటు ప్రవీణ్ పాల్గొన్నారు.

## గిరిజన నాయకుల అరెస్టును ఖండించిన బీఆర్ఎస్

- **శాంతియుత ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండల నాయకుల విమర్శ**



**సుజాతనగర్, జూన్ 2 ( ప్రజాజ్యోతి )**సింగరేణి భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారం కోసం చేపట్టాలని నిర్ణయించిన మహాధర్నాను అడ్డుకునేందుకు లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్ నాయక్‌తో పాటు ఆయన బృందాన్ని పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. సోమవారం సాయంత్రం కొత్తగూడెం పోలీసు యంత్రాంగం రాజేష్ నాయక్‌తో పాటు పలువురు నాయకులను అదుపులోకి తీసుకుని సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి సుమారు 24 గంటలపాటు నిర్బంధించిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, పర్యావరణ పరిరక్షణ వంటి ప్రజా సమస్యలపై శాంతియుతంగా ధర్నా నిర్వహించేందుకు ప్రయత్నించిన గిరిజన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై జరుగుతున్న ఉద్యమాలను అరెస్టులు, నిర్బంధాలతో అణచివేయాలని చూస్తే ప్రజల్లో మరింత ఆగ్రహం పెరుగుతుందని హెచ్చరించారు. ప్రభావిత గ్రామాల ప్రజలు చేపట్టే న్యాయమైన పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని గిరిజనుల హక్కుల సాధన కోసం జరిగే ఉద్యమాలకు సంఘీభావంగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సుజాతనగర్ మండల అధ్యక్షుడు లావుడ్యా సత్యనారాయణ నాయక్, నాయకులు చింతలపూడి జగన్, బూరుగు ఇస్తారయ్య, మండే చంటి, మాచినీ శ్రీకాంత్, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని తమ మద్దతు ప్రకటించారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు నివాళులు.**
- **ఉత్సాహభరితంగా పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు.**

**పాల్వంచ, జూన్ 2, ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్‌లో గల త్రివేణి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, రంగురంగుల బెలూన్లు, ఆకర్షణీయమైన రంగవల్లికలతో సుందరంగా అలంకరించారు.వేడుకలకు శ్రీకారం చుడుతూ తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ మాతృగీతాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా ఆలపించి, తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు, సీఆర్వో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన ఉద్యమం, దాని చారిత్రక ప్రాధాన్యాన్ని వివరించి, తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈ. రామ్మూర్తి, కిడ్స్ ఇన్‌చార్జ్ జి. కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. వేడుకలు దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవ భావనల నడుమ ఉత్సాహంగా సాగాయి.



# గిరిజనులకు విద్య, వైద్యం, సంక్షేమమే ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)



ఐటీడీఏ ద్వారా గిరిజన సంక్షేమంకు చెరగని ముద్రవేసే విధంగా పథకాలను నిర్దేశించుకొని ఆచరణలో పెట్టి ఫలితాలు సాధిస్తున్నామని ఐటీడీఏ పీవో బి.రాల్ వెల్లడించారు. మంగళవారం నాడు ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్తూపంకు నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహం కు పూజలు జరిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే జాతీయ గీతాలాపన చేసి, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి, జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి మీడియా మిత్రులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీవో బి.రాల్ మాట్లాడుతూ ఏజన్సీ ప్రాతంలోని ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌలిక వసతులు సాగు నీరు, త్రాగు నీరు, స్వయం ఉపాది తదితర రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో నాకు అవకాశం కలిగినందున ఎంతో సంతోషిస్తున్నానని అన్నారు. అనంతరం ఐటీడీఏ ద్వారా ఆదివాసి గిరిజన గ్రామాలలోని ప్రజలకు మరియు ఆశ్రమ పాఠశాల గురుకులాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి వివరించారు. జిల్లాలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు 50, ప్రభుత్వ గిరిజన వసతి గృహాలు 14, ప్రభుత్వ గిరిజన వికాసం పాఠశాల 01, కళాశాల వసతి గృహాలు మరియు 22. ప్రభుత్వ గిరిజన ప్రాదమిక పాఠశాలలు 219 మొత్తం 306 విద్య సంస్థలలో 24345 మంది విద్యార్థులు విద్యనభ్యసించుచున్నారన్నారు. ఉద్దీపకం 2 వర్క్ బుక్స్ ప్రాదమిక పాఠశాల స్థాయి విద్యార్థుల నైపుణ్యం పెంపుదల కొరకు నిపుణులైన ఉపాధ్యాయులతో ఉద్దీపకం (గణితం మరియు ఆంగ్లము సబ్జెక్టులలో) వర్క్ బుక్స్ తయారు చేసి విద్యార్థులకు సులభ రీతిలో అర్థం అయ్యేలా చెప్పడం జరుగుతుందన్నారు. అలాగే పదో తరగతిలో జిల్లాలో 19 గిరిజన విద్యా సంస్థల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. 2026 ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 1370మంది పరీక్షలకు హాజరు కాగా 1238మంది ఉత్తీర్ణతపొంది 90.36 % సాధించడం జరిగినది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో నాలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని, ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్ష ఆధారంగా 2025-26 విద్యా సంవత్సరంలో 36 మంది గిరిజన విద్యార్థులు సీట్లు సాధించారన్నారు. ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీలో సీట్లు పొందిన 29 మందికి ల్యాప్‌టాప్‌లో అందించడం జరిగిందని తెలిపారు. జన భాగిదారి అభియాస్ కార్యక్రమంలో భాగంగా 19 ఏజెన్సీ మండలాల్లోని 131 గ్రామాల్లో గిరిజన గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు స్వీకరించేందుకు గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామసభల్లో 1592 దరఖాస్తులు స్వీకరించి 253 పరిష్కరించామని తెలిపారు. ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు 5,024 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అవి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఆర్‌వోఎఫ్ఆర్ చట్టం కింద 1450 క్లెమ్‌ల పరిష్కారంకు అటవీశాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అలాగే స్కిల్ డవలప్‌మెంటు కింద 2025-26 సంవత్సరంలో వివిధ కోర్సుల్లో 280 మంది యువతకు శిక్షణ ఇచ్చామన్నారు. ఐటీడీఏలో అత్యంత ఆకర్షనీయంగా తీర్చిదిద్దిన గిరిజన మ్యూజియంను ఇప్పటి వరకు 1,95,000 వేల మంది సందర్శించారని, మ్యూజియం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సైతం రూ.కోటి మంజూరు చేయగా త్వరలోనే మరింత ఆకర్షనీయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన భద్రగిరిమార్ట్ ద్వారా సేంద్రీయ ఉత్పత్తులను సాధారణ వినియోగదారులకు చేరువ చేస్తూ స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, ఏపీ ఓ పవర్ వేణు, ఏటీడీవో పీసా అధికారి అశోక్, ఏడీఎంహెచ్వో సైదులు, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఆర్టీవో వెంకట పుల్లయ్య, ఏవో సున్నం రాంబాబు, ఎల్ టి ఆర్ డి టి మణిధర్, ఏసీఎంఓ రమేష్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, జేడీఎం హరికృష్ణ, సిడిపిఓ రాజకుమారి, మేనేజర్ ఆదినారాయణ, ఐటిడిఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పి.యం. బ్రదర్స్ ఆసుపత్రిలో అధికారుల ఆకస్మిక తనిఖీలు





**బాధిత ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను వెలుగులోకి తెచ్చే క్రమంలో ప్రజాజ్యోతి దినపత్రిక మరోసారి తన సామాజిక బాధ్యతను నిరూపించింది. ప్రజల ఆవేదనకు అక్షరరూపం ఇచ్చిన కథనాలతో అధికార యంత్రాంగం స్పందించడం గమనార్హం.**

## ప్రజాజ్యోతి కథనంతో కదిలిన వైద్య ఆరోగ్య శాఖ

- **బాధితుల ఆరోపణలపై డి.ఎం.&హెచ్.ఓ. ప్రత్యేక విచారణ**
- **విచారణ నివేదిక త్వరలో జిల్లా కలెక్టర్ చెంతకు**
- **న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధిత కుటుంబ సభ్యులు**

**కొత్తగూడెం, జూన్ 2 (ప్రజాజ్యోతి)** చుంచుపల్లి మండలం విద్యానగర్ లోని పి.యం. బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి ఇటీవల వెలుగులోకి వచ్చిన వివాదాలు, బాధిత కుటుంబ సభ్యులు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, అలాగే ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన వరుస కథనాల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్పందించింది. మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు సంబంధిత ఆసుపత్రిలో ప్రత్యేక విచారణ చేపట్టారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాందాస్ ఆధ్వర్యంలోని వైద్య ఆరోగ్య శాఖ బృందం ఆసుపత్రిని సందర్శించి పత్రికలో ప్రచురితమైన అంశాలపై క్షుణ్ణంగా పరిశీలన జరిపింది. ఈ సందర్భంగా వైద్య చికిత్స విధానం, రోగికి అందించిన సేవలు, ఆసుపత్రి నిర్వహణ, మౌలిక సదుపాయాలు, వైద్య ప్రమాణాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులు వివరాలు సేకరించినట్లు తెలిసింది. అలాగే సంబంధిత వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యం నుంచి వివరణలు తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల ఉపాధ్యాయుడు భానోత్ నరేష్ చికిత్సకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు, లేవనెత్తిన ప్రశ్నలు, ఆసుపత్రి యాజమాన్యం ఇచ్చిన వివరణల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఈ విచారణ చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. విచారణ అనంతరం సేకరించిన వివరాల ఆధారంగా సమగ్ర నివేదికను సిద్ధం చేసి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారికి, అనంతరం జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. నివేదికలో పొందుపరిచిన అంశాల ఆధారంగా తదుపరి చర్యలు ఉండే అవకాశముందని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ తనిఖీ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. హరీష్, డా. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### ››› స్పందించిన అధికార యంత్రాంగం

పి.యం. బ్రదర్స్ ఆసుపత్రికి సంబంధించి ప్రజాజ్యోతి దినపత్రికలో వరుసగా ప్రచురితమైన కథనాలు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. బాధిత కుటుంబ సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళనలు, ప్రజల్లో వ్యక్తమైన సందేహాల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విచారణకు ఆదేశించడం గమనార్హం. ప్రస్తుతం ఈ విచారణ నివేదికపై బాధిత కుటుంబ సభ్యులతో పాటు ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### ››› నివేదికలో ఏముంటుంది..?

చికిత్సలో ఏవైనా లోపాలు జరిగాయా..? ఆసుపత్రి నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా ఉందా..? మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి అవసరమైన ప్రమాణాలు పాటిస్తున్నారా..? బాధిత కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణల్లో వాస్తవాలు ఎంత మేర ఉన్నాయి..? వంటి అంశాలపై అధికారులు తమ నివేదికలో స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# ఘనంగా చర్మకారుల సంఘం 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **చర్మకారుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందించాలి**
- **ఫుట్‌వేర్ అసోసియేషన్ సభ్యులకు మెమెంటోలు అందజేసిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్**







**కొత్తగూడెం, జూన్ 2 ( ప్రజాజ్యోతి )** చర్మకారుల సంఘం 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంజీ రోడ్డులో గల వుడ్‌ల్యాండ్ షూ షోరూంలో చర్మకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపూడి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చర్మకారుల సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చర్మకారుల వృత్తి సమాజానికి ఎంతో అవసరమైనదని తరతరాలుగా వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న చర్మకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని అన్నారు. చర్మకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. వృత్తిపరమైన నైపుణ్యాలను ప్రోత్సహిస్తూ చర్మకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూతనందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజ నిర్మాణంలో చర్మకారుల పాత్ర ఎంతో కీలకమైందని కొనియాడారు. అనంతరం కొత్తగూడెం ఫుట్‌వేర్ అసోసియేషన్ సభ్యులకు ఎస్ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా చర్మకారుల సంఘం నాయకులు, సభ్యులు ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఫుట్‌వేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరిశెట్టి భాస్కర్, చర్మకారుల సంఘం గౌరవ సలహాదారు పెద్దపూడి రాము, నాయకులు ఆముదాల ప్రసాద్, అంబాల శ్రీనివాస్, గడ్డపార్ల శ్రీను, జైదా వెంకన్న, ఆముదాల రాజేష్, దాసరి రమేష్‌తో పాటు చర్మకారుల సంఘం సభ్యులు, ఫుట్‌వేర్ వ్యాపారులు పాల్గొన్నారు.

### ››› చర్మకారుల ఐక్యతకు ప్రతీకగా ఆవిర్భావ వేడుకలు

చర్మకారుల హక్కుల పరిరక్షణ, వృత్తి అభివృద్ధి, సంక్షేమం కోసం సంఘం చేస్తున్న కృషిని చర్మకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపూడి నాగేంద్రబాబు టి.ఏమ్.ఆర్పి.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంఘం మరింత బలోపేతమై చర్మకారుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

# వ్యవ"సాయం" చేద్దాం

- తెలంగాణ 80% వ్యవసాయ ఆధారిత రాష్ట్రం
- వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులుగా రైతులకు అండగా ఉందాం.... హేమంత్ కుమార్.. అసోసియేట్ డీన్
- ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**అశ్వారావుపేట, జూన్ 02, ప్రజాజ్యోతి :** తెలంగాణ 80 శాతం వరకు వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఉన్నందున రైతుల అభివృద్దే రాష్ట్రాభివృద్ధికి పునాది అని వ్యవసాయ కళాశాల అధ్యాపకులుగా విద్యార్థులుగా రైతులకు మనం వ్యవ"సాయం" చేద్దామని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంత్ కుమార్ మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, వారి త్యాగాలకు ఫలాలను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా మరింత వృద్ధి సాధించాలంటే వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం అత్యంత అవసరమని, రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం కూడా అభివృద్ధి చెందినట్టేనని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు రైతులకు అండగా నిలిచి ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందించేందుకు కృషి చేయాలని, యువత వ్యవసాయ రంగంపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. వ్యవసాయ విద్యార్థులు క్షేత్రస్థాయిలో గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాలను సందర్శించడం ద్వారా ప్రాయోగిక జ్ఞానం, నైపుణ్యాలు పెరుగుతాయని, రైతులతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా మెరుగైన పరిష్కారాలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరగూడెంలో ఘనంగా తెలంగాణ దినోత్సవం

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ సోయం నాగలక్ష్మి




**చర్ల, జూన్ 02: (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండలంలోని ఉప్పరగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సోయం నాగలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోయం నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఆవిర్భావం ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమని పేర్కొంటూ అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా, బలవంతపు వసూళ్ల వ్యవహారంపై డీఎస్పీ, సీఐలకు ఫిర్యాదు



**భద్రాచలం టౌన్ , జూన్ 2 , ప్రజాజ్యోతి** భద్రాచలం ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా, బలవంతపు వసూళ్లు, ప్రజలను బెదిరిస్తున్న ఘటనలపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్ ఆధ్వర్యంలో నేడు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ గారికి మరియు భద్రాచలం సీఐ నాగరాజు గారికి ఫిర్యాదు పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కుంజా సంతోష్ మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి పవిత్ర క్షేత్రమని, ఈ ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న అంశాలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ఈ వ్యవహారాల వెనుక ఉన్న వ్యక్తులు, ముఠాలు, ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పోలీసు అధికారులను కోరినట్లు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతలు మరియు భద్రాచలం క్షేత్ర గౌరవాన్ని పరిరక్షించే దిశగా పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మా, నిడదవోలు నాగబాబు, ముత్యాల శ్రీనివాస్, బోడ సత్యనారాయణ, సవలం వంశీ, ధర్మ జాగరణ – గోరక్షక సభ్యులు సుబ్రమణ్యం, సిద్ధార్థ, పృథ్వీ, పూర్ణ దరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భువన్ సుందర్ రెడ్డి

- నూతన బాధ్యతలపై శుభాకాంక్షలు తెలిపిన మిత్ర బృందం.



**పాల్వంచ, జూన్ 2, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడిగా నియమితులైన గంగిరెడ్డి భువన్ సుందర్ రెడ్డిని మంగళవారం సాయంత్రం ఆయన నివాసంలో మిత్రులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి శాలువాతో సత్కరించిన అనంతరం మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, భువన్ సుందర్ రెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ ఈ పదవిని పొందారని పేర్కొన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించి కాంగ్రెస్ పార్టీకి, పాల్వంచ పట్టణానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విజన్-24 మిత్రబృందం సభ్యులు సాధం రామకృష్ణ, ఫారెస్ట్ శంకరన్న, చింతలచెరువు గోవిందరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గంధం యాదగిరి, బొసెట్టి సాంబయ్య, జూపూడి ప్రభాకర్ రావు, జొన్నలగడ్డ పాల్‌రాజ్, శనగ రామచందర్‌రావు, తోట శ్రీనివాసరావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి తండ్రీకొడుకుల మృతి





**చర్ల, జూన్ 02: (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. చేపల వేటకు వెళ్లిన తండ్రీకొడుకులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు. ఈ ఘటనతో మొగలిపల్లి కొత్తూరు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.గ్రామానికి చెందిన రాముల సూర్యారావు (38), ఆయన కుమారుడు దేవాన్ష్ (8) తాలిపేరు ప్రాజెక్టు వద్ద చేపల వేట కోసం వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి మృతి చెందారు .స్థానికులు నుండి సమాచారం అందుకున్న పోలీసులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం తండ్రీకొడుకుల మృతదేహాలను నీటిలో నుంచి వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం వారిని చర్ల సిహెచ్ సికి తరలించారు.ఒకే కుటుంబానికి చెందిన తండ్రీకొడుకులు దుర్మరణం చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వేడుకలు







**ఆళ్ళపల్లి. జూన్2. ప్రజాజ్యోతి** మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వమువ్వన్నెల రెపరెపలు మండల పరిషత్ కార్యాలయం (MPDO), తహశీల్దార్ కార్యాలయాల్లో స్థానిక పోలీస్ స్టేషన్ లో అధికారులు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ స్థానిక పాఠశాలల్లో విద్యార్థులు తెలంగాణ ఆవిర్భావ,కార్యక్రమలు అలరించారు. "జయ జయహే తెలంగాణ" గీతాలాపనతో ప్రాంగణాలు మారుమోగాయి. మండల కేంద్రంలోని నాయకుల సందేశం "దశాబ్దాల పోరాటం, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలమే నేటి స్వరాష్ట్రం. మండల పరిధిలోని అన్ని గ్రామాలను ప్రగతి పథంలో నడిపించడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళ అన్నారుఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పలు గ్రామపంచాయతీ లలో నిర్వహించారు.ఈ కార్యక్రమంమండల వ్యాప్తంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు. సర్పంచ్ లు. ఉపసర్పంచ్ లు వార్డుమెంబర్లు. స్థానిక స్టేషన్ లో ఎస్.ఐ సిబ్బంది కలిసికట్టుగా పాల్గొనడంతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిశాయి.

## రక్త దానం చేసి ప్రాణదాతలుగా మారండి...

- సేవాభావం పెంపొందించుకుంటూ సమాజ సేవలో యువత ముందుండాలి..ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- నూతన 100 పడకల పరిశీలన, అధికారులతో సమీక్ష







**అశ్వారావుపేట, జూన్ 02, ప్రజాజ్యోతి :** రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే ప్రాణదాతలుగా యువత ఎదగాలని, సేవా భావాన్ని పెంపొందించుకుంటూ సమాజ సేవలో ముందుండాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే జారే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతోమంది ప్రాణాలను రక్షిస్తుందని అన్నారు. యువత సామాజిక బాధ్యతను గుర్తించి స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని, రక్తదానం చేయడం వల్ల దాత ఆరోగ్యానికి కూడా ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వంటి ప్రత్యేక సందర్భాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొని రక్తదానం చేశారు.

### ››› 100 పడకల నూతన ఆసుపత్రి పరిశీలన అధికారులతో సమీక్ష

నిర్మాణంలో ఉన్న వంద పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే జారే మంగళవారం పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవన నిర్మాణ పనుల నాణ్యతను ఎమ్మెల్యే పరిశీలించి, ఇంకా మిగిలి ఉన్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది నియామకం, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చి ఆసుపత్రిని ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు ఆసుపత్రి నిర్మాణం, మిగిలిన పనుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్ జూపల్లి శశికళ, రమేష్, మున్సిపల్ కమిషనర్ దీపక్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కౌన్సిలర్లు నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పురిటి గడ్డపై నిర్లక్ష్య మేలా!

- -ఆలస్యంగానే ఆవిర్భావ వేడుకలు
- -రాత్రి 8 తర్వాతనే ప్రారంభమైన వేడుకలు
- -ప్రచార లోపమే కారణమా?
- -కార్మికులు లేకపోవడమే శాపమా!
- -వేడుకల తీరు పట్ల సర్వత్ర విమర్శలు!
- -వైఖరి మార్చుకోవాలంటున్న కార్మికులు!



**ఇల్లందు, జూన్ 2, ప్రజాజ్యోతి:** సింగరేణికి పుట్టినిల్లయిన పురిటి గడ్డ కన్నీరు పెట్టుకుంటుంది. తన పట్ల వివక్షత చూపుతున్నారని విలవిలలాడుతుంది. 136 ఏళ్ల క్రితం ఇల్లందులో సింగరేణి ఆవిర్భవించి బొగ్గు ఉత్పత్తి చేసి దేశానికి వెలుగులు నింపింది. అప్పటి నుండి కళకళలాడిన ఇల్లందు ఏరియా నేడు గనులు మూతపడుతూ... కార్మికులను డిప్యూటేషన్ పై ఇతర ఏరియాలకు బదిలీ చేయడం వెరసి నేడు బోసిపోతుంది. సింగరేణి సంస్థ.. అధికారుల వైఖరి ఇల్లందు ఏరియాకు శాపంగా మారిందని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. దీంతో యాజమాన్యం ఇల్లందు ఏరియా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాలలో ఘనంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు నిధులను సైతం కేటాయించింది. కానీ ఇల్లందు ఏరియాలో మాత్రం మొక్కుబడిగానే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు సందర్శకుల కండ్లకు కనిపిస్తుంది. సాధారణంగా ప్రతి ఏటా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సాయంత్రం 6 గంటల తర్వాత ప్రారంభమవడం సహజం. కానీ ఈ ఏడాది సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో మాత్రం రాత్రి 8 దాటినా కానీ వేడుకలు ప్రారంభం కాకపోవటం విశేషం. సింగరేణి కార్మికులు లేకపోవడంతో ఇల్లందు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలను వేడుకలను వీక్షించేందుకు రప్పించడంలో ఇల్లందు ఏరియా పూర్తిగా విఫలం చెందిందని కార్మికులు విమర్శిస్తున్నారు. ఏదో కూతురు మంత్రంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంబంధించి ఆటోలలో మాత్రమే కార్మిక వాడల్లోనే ప్రచారాన్ని నిర్వహించారని, పూర్తిస్థాయిలో ప్రజలను రప్పించే విషయంలో విఫలం చెందారని కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు. ఇల్లందు ఏరియాలో బొగ్గు నిక్షేపాలు తగ్గడం... గనులు మూతపడడం... నూతన గనులకు ఆలస్యం కావడం... ఇక్కడ పని చేసే కార్మికులను డిప్యూటేషన్ పై ఇతర ఏరియాలకు బదిలీ చేయడం వల్లనే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కళ తప్పిందని చెప్పొచ్చు. ఏదో సరదాగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తిలకించేందుకువెళ్లిన ప్రజలకు రాత్రి 8 దాటినా కానీ ఎలాంటి హంగు ఆర్భటాలు కనిపించకపోవడం.. కేవలం కాలి కుర్చీలు మాత్రమే దర్శనం ఇవ్వడంతో కొంత నిరుత్సాహానికి గురైనట్లు తెలుస్తుంది. ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి ప్రజలను జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియం కు తీసుకురావడంలో ఇల్లందు ఏరియా పూర్తిగా విఫలం చెందిందని... ప్రధానంగా కార్మిక వాడల్లో మినహాయించి ఇతర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించకపోవడమే ప్రధాన కారణమని కార్మికులు పేర్కొంటున్నారు. మరి ముఖ్యంగా 8 దాటిన తర్వాతనే ఆవిర్భావ దినోత్సవ వేడుకల ప్రాంతంలో స్టాల్స్ ను ఏర్పాటు చేయడం, వేరే వారిని తీసుకువచ్చి స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని కోరడం విశేషం. అంతేకాకుండా సాయంత్రం 6 గంటలకు జరగాల్సిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాత్రి 8 దాటినా కానీ ప్రారంభం కాకపోవటం ఏమిటనే ప్రశ్నలు సైతం ఉత్పన్నమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాను కనుమరుగు కానివ్వకుండా.. నూతన ప్రాజెక్టులను తీసుకువచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆదిశగా యాజమాన్యం చొరవ చూపడం లేదని, దానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల ఏర్పాట్లే నిదర్శనమని కార్మికులు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా పట్ల అధికారులు కొంత వివక్షత విడనాడాలని, ఇల్లందు ఏరియా భవిష్యత్తు కోసం కృషి చేయాలని, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఏదో మొక్కుబడిగా కాకుండా అట్టహాసంగా ఏర్పాట్లు చేయడంతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై వేడుకలను వీక్షించేలా చూడాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

# అమరవీరుల త్యాగఫలం తెలంగాణ

- పోరాడి సాధించుకున్నాం అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుకుందాం
- ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని రంగాలలో పురోగతి సాధించాం.... జారే ఆదినారాయణ, ఎమ్మెల్యే,
- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**అశ్వారావుపేట, జూన్ 02, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగఫలమని, ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా రాష్ట్రాన్ని సాధించుకున్నామని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అన్ని రంగాలలో తెలంగాణ గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్ తదితర రంగాలలో విశేష మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, పోరాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పాటుతో ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు అమలు కావడంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు సుస్థిరమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ దీపక్ రెడ్డి, తుమ్మ రాంబాబు, తాడేపల్లి రవి, జూపల్లి ప్రమోద్,పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.